www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం 16.01.2025



## సంక్రాంతి సంబురాల్లో ఏలేటి

నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంక్రాంతి సంబరాల్లో పాల్గొని అలరించారు. సంక్రాంతిని పురస్కరించుకుని తమ నివాసంలో గాలిపటాన్ని ఎగురవేసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

– కలంజ్యోతి, నిర్మల్



# 33 ఏళ్ల కల సాకారం

## జాతీయ పసుసు బోర్డు ఏర్పాటు







- న్యూ ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రారంభించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- పాల్గొన్న నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి

3లో



## బీఆర్ఎస్‌ది ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఆ పార్టీ నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదు
- తెలంగాణలో చట్టం తన పని తాను చేసుకుంటుంది
- ఢిల్లీ నుంచి దేశ ప్రజలకు దిశ నిర్దేశం చేస్తాం
- ఏఐసీసీ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం

2లో

## తెలంగాణకు రండి మా గుండెల్ని డప్పు చేసి కొడుతం

4లో

డప్పు కళాకారుడికి ప్రధాని వందనం
హర్షం వ్యక్తం చేసిన మిట్టపల్లి
'ఎంత గొప్ప దృశ్యం' అంటూ సురేందర్ పొగడ్త





కలంజ్యోతి
గురువారం 16.01.2025



## కేసీఆర్ ఆధ్వర్యంలో
# ముగ్గుల పోటీలు

**కలంజ్యోతి, చెన్నారావుపేట :**
వరంగల్ జిల్లా చెన్నారావు పేట గ్రామంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా కొసవాడలో కంది కృష్ణ చైతన్యరెడ్డి, రవి చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో 105 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో మహిళ సమైక్యతకు, వారిలో దాగివున్న సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. పోటీల్లో మొదటి బహుమతి రోడ్డ సుకన్య, రెండవ బహుమతి గాదరాజ పూజ, ఉప్పునూతల సమత, మూడవ బహుమతి పర్ష స్రవంతి, నాలుగవ భాగమతి అల్లాడి స్రవంతి గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉప్పునూతల రాజు, రాయరాకుల ఆకుల శ్రీకాంత్, పర్ష రాజేష్, ఉప్పునూతల రాంప్రసాద్, అడుప యశ్వంత్, వడ్లకొండ శ్రీకాంత్, వైనాల శ్రీరామ్, అఖిల్, కార్తీక్, అరవింద్, మహిళలు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌ది ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ
## సీఎం రేవంత్ రెడ్డి

**కలంజ్యోతి, న్యూఢిల్లీ :**
ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సినంతగా ఏమీ లేదనీ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ను బీఆర్ఎస్ఎస్ గా అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీతో వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చట్టం తన పద్ధతిలో నడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న ఆయన ఎక్కడైనా, ఎవరిపైనైనా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని పునరుద్ఘాటించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తితేనే పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం హయంలో పోలీసులతో కలిసి బీఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారన్నారు. కానీ తాము అలా చేయడం లేదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం.. అక్కడ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆర్ఎస్ఎస్‌తో తమది సిద్ధాంతపరమైన వైరుధ్యమన్నారు. స్వాతంత్ర్యం కోసం



ఆర్ఎస్ఎస్ ఏ పోరాటం చేయలేదన్న సీఎం వారెవరూ ఎలాంటి త్యాగాలు చేయలేదన్నారు. స్వాతంత్ర్యం గురించి ప్రశంసించేందుకు, చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల వాస్తవ సిద్ధాంతమే అదని, మోహన్ భాగవత్ (ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్) అదే చెప్పారని, స్వాతంత్ర్య పోరాటంతో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. స్వాతంత్ర్యానికి విరుద్ధంగా ఎవరైనా మాట్లాడితే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భాగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ఏఐసీసీ నుంచి దేశ ప్రగతి ప్రణాళికలు**
ఏఐసీసీ నూతన కార్యాలయం దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక కాబోతోందని సీఎం రేవంత్ రెడ్డి



తెలిపారు. దేశ ప్రగతి కోసం ప్రణాళికలు సిద్ధం చేసే కార్యాలయాన్ని కాంగ్రెస్ నిర్మించుకుందన్నారు. ఈ కార్యాలయం నుంచే దేశాన్ని బలమైన, శక్తిమంతమైన దేశంగా మార్చడానికి ప్రణాళికలు రచిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ద్వారా దేశానికి రాజ్యాంగాన్ని అందించిందన్నారు. ఆ రాజ్యాంగ స్ఫూర్తితో పేద ప్రజలు.. ముఖ్యంగా ఆదివాసీలు, దళితులు, బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతోందని సీఎం తెలిపారు. 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఇన్ని సంవత్సరాల తర్వాత సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. ఇన్ని సంవత్సరాలు దేశాన్ని నడిపించిన కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ఇన్ని రోజులు ప్రజలకు సేవలు అందించిందనేందుకు ఇదే నిదర్శనమన్నారు.

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం
# క్యాలెండర్ ఆవిష్కరణ

**కలంజ్యోతి, వరంగల్ :**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా 2025 సంవత్సరం క్యాలెండర్ ను సంఘం కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ఇంకా విస్తృత పర్చాలన్నారు. నిరుపేద పద్మశాలి విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. తెలంగాణ పద్మశాలి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా రాష్ట్ర తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.బాలరాజు, పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ఆర్గనైజషనల్ సెక్రటరీ కొండబత్తుల రాజమౌళి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బింగి సురేష్, జిల్లా కోశాధికారి ఆడెపు నాగరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి గుర్రపు రాజమౌళి, జిల్లా ఆర్గనైసింగ్ కార్యదర్శి సిరిమల్లె లింగమూర్తి, జిల్లా ప్రచార కార్యదర్శి కోడూరి రమేష్, కార్యవర్గ సభ్యులు బూర రజిత, మాచర్ల శివప్రసాద్, బాసాని రాజకుమార్, కుసుమ గురుప్రసాద్ వివిధ శాఖల పద్మశాలి ఉద్యోగులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
గురువారం 16.01.2025 Local News

# 33 ఏళ్ల కల సాకారం

## జాతీయ పసుసు బోర్డు ఏర్పాటు



**కలంజ్యోతి, నిజామాబాద్ :**

నిజామాబాద్ జిల్లా రైతుల చిరకాల వాంఛ నెరవేరింది. జాతీయ పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటైంది. మంగళవారం సంక్రాంతి పర్వదినాన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్‌గోయల్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ ధర్మపురి పాల్గొన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గతేడాది అక్టోబరు 1న మహబూబ్‌నగర్ సభలో ప్రధాని మోదీ ప్రకటించారు. ఆ తర్వాత అక్టోబర్ 4న కేంద్ర వాణిజ్య శాఖ దీనిపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసేదీ అందులో పేర్కొనలేదు. తాజాగా నిజామాబాద్‌లో బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. దానికి ఛైర్మన్‌గా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు పల్లె గంగారెడ్డిని నియమించింది.

**ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డు..**

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీకి కట్టుబడి జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేశామని గోయల్ చెప్పారు. ఈ బృహత్తర బాధ్యతను పల్లె గంగారెడ్డిపై పెట్టామన్నారు. పసుపు బోర్డును సరైన దిశలో నడిపించాలని ఆ బోర్డు ఛైర్మన్ గంగారెడ్డికి సూచించారు. సంక్రాంతి పర్వదినం రోజున పసుపు రైతులకు ప్రధాని పసుపు బోర్డును కానుకగా ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.



### పసుపు బోర్డు ఏర్పాటుతో

# నెరవేరిన రైతుల కల

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి**

**మాట నిలబెట్టుకున్న మోడీ సర్కార్**

**కలంజ్యోతి, జగిత్యాల :**

సంక్రాతి కానుకగా మోడీ సర్కార్ రైతులకి పసుపు బోర్డు అందించందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ఏర్పాటు ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి వల్లనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ప్రధాని మోడీ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం శ్రావణి మాట్లాడుతూ జాతీయ పసుపుబోర్డు ఛైర్మన్ గా ఎన్నికైన పల్లె.గంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటు తో రైతులకు అనేక కొత్త అవకాశాలు రానున్నాయని తెలిపారు. జగిత్యాల జిల్లా ప్రాంత పసుపు రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు కొక్కు గంగాధర్,రాంరెడ్డి, రమేష్, బీజేపీ నాయకులు, నలువాల తిరుపతి, సత్యనారాయణ, దశరథ రెడ్డి, రాజన్న, నరేష్, జున్ను రాజేందర్ సంతోష్, రాము, మహేష్, శేఖర్ పాల్గొన్నారు.





# గురుకులాల బలోపేతానికి కృషి

**ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల పోస్టర్**

**ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**కలంజ్యోతి, జగిత్యాల :**

రాష్ట్రంలో ఉన్న గురుకులాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ గురుకులాల్లో 202526 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకై పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల కు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు. జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి, దుమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నరసింహులు మరణం తీరని లోటు

**కలంజ్యోతి, నర్సాపూర్ :**



నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని సాదులనగర్ గ్రామానికి చెందిన గుడికాడ నరసింహులు మరణం మండల ప్రజలకు తీరని లోటు అని పలువురు రాజకీయ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకుల మాట్లాడుతూ నరసింహులు లేనిలోటు మండల ప్రజలకే కాదు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు తీరనిలోటని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుడికాడ అంత్యక్రియల్లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని నరసింహులకు ఘన వీడ్కోలు పలికారు.

### ఘనంగా మాయావతి

# జన్మదిన వేడుకలు

**కలంజ్యోతి, వరంగల్ :**

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పుట్టినరోజు వేడుకలు వరంగల్ జిల్లా కేంద్రంలోని తూర్పు కాశిబుగ్గ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాయావతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు బస్కె నాగరాజు హాజరై మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ లో మాయావతి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేశారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను వందల మందిని ఐఏఎస్, ఐపీఎస్, వంటి ఉన్నత చదువులు చదివించారన్నారు. విద్యతోనే యువతకు జ్ఞానం మంచి మార్గంలో నడుస్తారంటూ తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేల పాఠశాలలు, వందల కాలేజీలు నిర్మించి విద్యార్థులకు విద్యను అందించే మార్గంలో నడిచారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, సీనియర్ నాయకులు రవీందర్, వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను మనోహర్, వర్ధన్నపేట ప్రధాన కార్యదర్శి రాంబాబు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.







# తెలంగాణకు రండి మా గుండెల్ని డప్పు చేసి కొడుతం

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఇంటా సంక్రాంతి సందడి నెలకొంది. న్యూఢిల్లీలోని మంత్రి నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రధాని మోదీకి కేంద్రమంత్రి దంపతులు జి.కిషన్ రెడ్డి, కావ్య కిషన్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డప్పు కళాకారుడికి చేతులు జోడించి వందనం చేయడం పట్ల ప్రముఖ కవి, గాయకుడు సురేందర్ మిట్టపల్లి ప్రధాని మోదీని పొగిడారు. అత్యంత సంతోషం వ్యక్తం చేస్తూ తన కవిత్వానికి పని చెప్పారు.

**ఈ దృశ్యం నా గుండెను కదిలించింది..**
'ఎంత గొప్ప దృశ్యం ఇది.. ప్రధాని మోదీ నుదుటితో తాకి మొక్కినందుకు చెప్తలేను అంటరాని మనుషులని పట్టుకోకూడని, చేతులని ఊరికి అవతల నిలబెట్టి తరతరాలుగా అవమానించుతూ అదే గుడిసెల ముందు నిలబడి మేము ఎన్నికల్లో నిలబడ్డాం మమ్మల్ని పదవుల్లో నిలబెట్టేందుకు మా పాదయాత్రకు దరువు కొట్టండి. మేము ఎన్నికల్లో గెలిచాం.. మా విజయ యాత్రకు డప్పు కొట్టండని, పిలిచి ఊరేగిన నేతలందరినీ అడుగుతున్న ఎప్పుడైనా మీ కోసం ముందు నడిచి మిమ్ముల గెలిపించిన ఆ చేతుల్ని మనుషుల్ని ఎన్నడన్న కనీసం మనుషులని గుర్తించారా? ఆలోచించుకోండి అందుకే ఈ దృశ్యం నా గుండెను కదిలించింది. ప్రధాని మోదీ ఈ సారి మా తెలంగాణకు రండి మా గుండెల్ని డప్పు చేసి కొడుతం మీకోసం' అంటూ సురేందర్ మిట్టపల్లి తన కవిత్వం ద్వారా హర్షం వ్యక్తం చేశారు.

# లబ్ధిదారుల ఎంపికకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 22 లోగా అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేయాలని, పంచాయతీలలో గ్రామ సభలను, పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26 నుండి ఈ పథకాలను అమలుకు నిర్ణయించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లకు ప్రతి యేటా ఎకరానికి రూ. 12 వేల చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి



విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా రూ.12 వేలు అందించనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. పథకాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో అర్హులకు పథకాలు అందేందుకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు, ఎపిఎంలు, అధికారులచే సమన్వయ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ కోసం క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి పాల్పడ్డ ఇద్దరు అరెస్ట్



**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల మంజుల ఇంట్లో ఈ నెల 4 న అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డ ఇద్దరిని పట్టుకొని, అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కేసు వివరాలు తెలిపారు. మల్యాల గ్రామానికి చెందిన మ్యాక మహేష్, కుంద బాబులు చోరీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. మంగళవారం వారిని పట్టుకొని, రిమాండ్ కు తరలించమన్నారు. అలాగే వారి నుంచి మూడు తులాల బంగారం రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాశీ కి వెళుతుండగా బస్సు దగ్ధం

### ఒకరి మృతి




**కలంజ్యోతి, నిర్మల్ :**
నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ నుంచి కాశీ యాత్రకు బయలుదేరిన బస్సు ప్రమాదవశాత్తు ఉత్తర ప్రదేశ్ లోని బృందావన్ వద్ద దగ్ధమైంది. ఈ ఘటనలో శీలం దత్తాద్రి (61) సజీవ దహనం అయ్యాడు. ఈ నెల 1న ప్రైవేటు ట్రావెల్స్ లో ఉత్తర భారత దర్శనానికి భక్తులు బయలుదేరారు. బస్సు ఆగి ఉన్న సమయంలో భక్తులు క్రిందకు దిగారు. ఐతే మృతుడు ఆరోగ్యం సరిగా లేక బస్సులో ఉండిపోయాడు. అదే సమయంలో బస్సు దగ్ధం అయింది. దీంతో మృతుడు సజీవ దహనం అయ్యారు. మృతుడు దత్తాద్రి పల్సి గ్రామ వాసి. ఈ ఘటనలో ప్రయాణికుల సామగ్రి పూర్తిగా దగ్ధమైంది.

## గాలిపటం ఎగరేస్తూ బాలుడి మృతి



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతానికి చెందిన ఉబెజ్ (11) అనే బాలుడు గాలిపటం ఎగరేస్తూ కింద పడి మరణించాడు. ఇంటి పైభాగంలో గాలిపటం ఎగరేస్తున్న సమయంలో అదుపు తప్పి కింద పడ్డాడు. కుటుంబ సభ్యులు 108 కు ఫోన్ చేశారు. ఆసుపత్రికి తరలించేసరికి బాలుడు మృతి చెందాడు.

## వైఆర్ టీవీ యూట్యూబ్ ఛానల్ పై ఫిర్యాదు

**కలంజ్యోతి, మల్యాల :**
వైఆర్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ పై మల్యాల పోలీస్ స్టేషన్లో యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 14 న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై ఛానల్ లో అనుచిత వ్యాఖ్యలు, పలు ఆరోపణలతో మాట్లాడి ఎమ్మెల్యే వ్యక్తి గత ప్రతిష్టను దిగజార్చరని పేర్కొన్నారు. ఛానల్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ నరేష్కు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, కట్కం వినయ్, సంత ప్రకాష్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి
గురువారం 16.01.2025
Cinema

# ఇక చాలు వదిలేయండి!



మజాకా సినిమా టీజర్ లాంచ్ లో దర్శకుడు త్రినాథరావు నటి అన్షుపై చేసిన వ్యాఖ్యలపై దుమారం రేపాయి. నటి శరీరాకృతి గురించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో వెంటనే స్పందించిన త్రినాథరావు సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణ చెప్పారు. పొరపాటు జరిగిందని, తనను క్షమించాలని అన్షును కూడా కోరారు. సోషల్ మీడియాలో ఆయన వ్యాఖ్యల వీడియో వైరల్ గా మారడంతో వివాదం పూర్తిగా సమసిపోలేదు.

ఈ నేపథ్యంలోనే నటి అన్షు కూడా ఈ ఘటనపై స్పందించారు. ఈ వివాదానికి ఇంతటితో ముగింపు పలకాలంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో పెట్టారు. డైరెక్టర్ త్రినాథ రావు చాలా మంచి వ్యక్తి అని, అందరితోనూ చాలా స్నేహంగా ఉంటారని అన్షు చెప్పారు. మజాకా సినిమా షూటింగ్ లో తాను పాల్గొన్న 60 రోజులూ తనను ఓ కుటుంబ సభ్యురాలిగా చూసుకున్నారని చెప్పారు. ఆయనపై తనకు గౌరవం ఉందన్నారు.

టాలీవుడ్‌లో తన సెకండ్ ఇన్నింగ్స్‌కు ఇంతకంటే మంచి దర్శకుడు ఉండరేమోనని అన్షు వ్యాఖ్యానించారు. ఆయన చేసిన కామెంట్స్ విషయంపై చర్చను ఇక ఆపేయాలని కోరుతూ మజాకా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు అన్షు చెప్పారు.